


## పల్లె పల్లెనా పోరు కెరటాల కోసం



ఒకవైపు లాబీయింగ్ చేస్తూనే మరోవైపు పోరాటాన్ని ఉధృతం చేయాలని కేసీఆర్ మొదటినుంచి భావించారు. అదే విజయతీరాలకు చేరుస్తుందని నిరూపించారు. లక్షలాది మంది ప్రజలు హాజరైన భారీ బహిరంగసభల్లో ప్రసంగిస్తూనే మరోవైపు మారుమూల పల్లెల్లోనూ తెలంగాణ సమర శంఖారావం పూరించారు. అందుకు బీఆర్ఎస్‌ను, తెలంగాణ వాదాన్ని పల్లెలోగిళ్లకు తీసుకెళ్లారు. పల్లెబాట, నగరబాట, దళితవాడల్లో బస, తండాబాట వంటి వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి తెలంగాణ ఉద్యమాన్ని మారుమూల ప్రాంతాలకు విస్తరించారు. ఈ కార్యక్రమాలు తెలంగాణ జీవనచిత్రాన్ని లోతుగా పరిశీలించటం, వారిని ఉద్యమంలోకి ఆహ్వానించటం వంటి లక్ష్యాలతో వీటిని రూపొందించారు. ఈ కార్యక్రమాల స్ఫూర్తితోనే తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత గ్రామజ్యోతి, పల్లెప్రగతి, పట్టణ ప్రగతి వంటి విప్లవాత్మక పథకాలను కేసీఆర్ ప్రారంభించారు. అంతే కాదు కేసీఆర్ చేపట్టిన తండాబాట స్ఫూర్తితోనే రాష్ట్రవ్యాప్తంగా 3,146 గిరిజన తండాలు, ఆదివాసీ గూడేలను బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామపంచాయతీలుగా ఏర్పాటుచేసింది.





లాగా విజయతీరాలను చేరుకోలేకపోయాయి. భారతదేశంలో వచ్చిన అస్తిత్వ ఉద్యమాలన్నిటిలో తెలంగాణ ఉద్యమం మాత్రమే విజయం సాధించింది. తెలంగాణ ప్రజల ఆకాంక్ష 1952లో ముల్కీ ఉద్యమం రూపంలో, ఆ తర్వాత 1969 తొలి దశ మొదలుకుని 2001లో కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ స్థాపించిన (దీన్నే మలిదశ అంటున్నాం) తర్వాత హింసకు తావులేకుండా పార్లమెంటరీ ప్రజాస్వామ్య పంథాలో ఉద్యమాన్ని నడిపించటం అనే వ్యూహంతో విజయం సాధించింది. ఇది విశాల ప్రాతిపదికన, సబ్బండ వర్గాల ఆకాంక్షగా ప్రతిఫలించిన ఉద్యమం. ప్రజలందరి భాగస్వామ్యంతో జరిగిన పోరాటం. ఉద్యమ ఆకాంక్షతోపాటు ఉద్యమాన్ని కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీ నడిపించిన క్రమం ఆదర్శప్రాయమైంది. ప్రత్యేక రాష్ట్ర మహాలక్ష్య సాధనలో అన్ని రాజకీయ పార్టీలను బీఆర్ఎస్ ఏకం చేయగలిగింది. ఉద్యమ గతానుభవాలను దృష్టిలో ఉంచుకొని హింసకు ఏ మాత్రం తావు లేకుండా ఎప్పటికప్పుడు వ్యూహాన్ని మార్చుకుంటూ వెళ్లటం వల్ల మాత్రమే 2014 జూన్ 2వ తేదీన తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా అవతరించింది.

### అందరి నోటా 'జై తెలంగాణ'

2001లో టీఆర్ఎస్ పార్టీ పెట్టిననాడు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం 2014లో రాష్ట్రాన్ని సాధించేదాకా కేసీఆర్ అలుపెరగని పోరు సలిపారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ అనుసరించిన వ్యూహాలు, చేసిన పోరాటాలు అనన్యసామాన్యం. అనుభవాలు నేర్పిన పాఠాలతో 'ఈసారి తెలంగాణ తిరిగి వెనక్కి మళ్లితే..